# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**
**తేది: 09 మే, 2021.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : కోవిడ్ వల్ల ఉపాధిపనులు ఆపిన చోట అలవెన్స్ క్రింద పూర్తి వేతనం ఇచ్చుట గురించి...**

**ఆర్యా!**

కరోనా సమయంలో గ్రామీణ పేదలకు ఉపాధిహామీ పథకం వెన్నుదన్నుగా నిలిచింది. కూలీలే కాకుండా సన్న, చిన్నకారు రైతులు, వృత్తిదారులు పెద్ద ఎత్తున పనులకు వెళుతున్నారు.

ప్రభుత్వ లెక్కలు ప్రకారం రోజుకు 32 లక్షల మంది తక్కువగాకుండా పనుల్లో ఉంటున్నారు. కానీ మొత్తం జాబుకార్డుదారుల లెక్కల ప్రకారం చూస్తే 40% మించి పనులు కల్పించలేదని తెలుస్తుంది. ప్రస్తుతం వ్యవసాయ పనులు లేవు. మరో పక్క కోవిడ్ కర్ఫ్యూ వల్ల గ్రామీణ పేదలకు ఉపాధిహామీ తప్ప మరో పనులు లేవు. ఈ పనులను కూడా అన్ని జిల్లాల్లో అడిగిన అందరికి చూపడంలేదని మా దృష్టికి వచ్చింది. కరోనా కారణంగా అక్కడక్కడ అధికారులు పనులు నిలిపివేస్తున్నట్లు తెలుస్తుంది.

కాబట్టి మే పూర్తయ్యే వరకు కరోనా వల్ల పనులు నిలిపిన చోట అలవెన్స్ క్రింద మస్టరు వేసుకొని రోజు వేతనం ఇవ్వాలని, కరోనా ప్రభావం లేని గ్రామాలలో కూడా కొలతలతో నిమిత్తం లేకుండా అడిగిన అందరికీ పని చూపించి గిట్టుబాటు వేతనం ఇవ్వాలని, చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని కోరుతున్నాము.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి